ఖుర్‌ఆన్, మన ఆఖరి ప్రవక్త, వారి అనుచరుల మరియు మన మహాత్ముల విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవ సందేశం)

Volume 3 Issue 3 March 2015

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్

నాజిమ్, ఇదారా అష్రఫుల్‌ఉలూమ్ హైదరాబాదు

మెంబర్ షిప్ వివరాలు

సంచిక వెల: 20/- సంవత్సర రుసుము: 200/-

బ్యాంకు ఎకౌంట్ పేరు: MOHD ABDUL QAVI

బ్యాంకు ఎకౌంట్ నెంబరు: 035210011034204

బ్యాంకు పేరు మరియు బ్రాంచి: ANDHRA BANK, MALAKPET BRANCH

మెంబర్ షిప్ రుసుమును మనీ ఆర్డరు చేయదలచిన వారు ఈ అడ్రసుకు పంపించగలరు

Paigam e Hidayath, C/o. Idara Ashraful Uloom, 17-1-391/2/79/A, Khaja Bagh, Saidabad, Hyderabad-59. Phone: 040-24070681, 7702234385

నేను, ముహమ్మద్ అబ్దుల్ ఖవీ, ప్రింట్‌లైన ప్రింటర్స్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇందిరా అష్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్ హైదరాబాద్ తరుపున ప్రవేశ పెడుతున్నాను.

Published at 17-1-391/2/79/A, Khaja Bagh Colony, Saidabad, Hyderabad-500059
Phone: 040-24070681, Fax: 040-24071131, Cell: 7702234385

www.idara.info E-mail: paigamehidayath@yahoo.com

విషయ సూచిక

1. సంపాదకీయం	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	5
2. ఖుర్ఆన్ ప్రవచనాలు	ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్ (దామత్)	10
3. జీవిత చరిత్ర	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	13
5. ఇస్లామీ చరిత్ర–17		19
7. పెళ్ళి–3.1	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ	21
8. దర్సె ఖుర్ఆన్	ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్ (దామత్)	23
9. జికిరె హబీబ్	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్)	26
10. ఔరతోఁ కీ నమాజ్	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ (దామత్)	30
11. షాదీ–3.2	ముహమ్మద్ అబ్దుల్ ఖవీ (దామత్)	33
12. ఏప్రిల్ ఫూల్	మౌలానా మర్గూబుర్ రహ్మాన్ మజాహిరీ	38
13. జుమా నమాజు ప్రాముఖ్యం		**09**
14. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వైద్యం		**18**
15. అల్లాహ్ యొక్క మహిమలు		**20**
16. ఏక్ గునాహ్		**29**
14. తిబ్బె నబవీ, ఘరోఁ మెఁ బర్కత్		**37**

ఉత్తర ప్రత్యుత్తరాల కోసం సంప్రదించండి

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17–1–391/2/79/అ, ఖాజా బాగ్ కాలనీ, సయీద ఇబాద్, హైదరాబాదు–500059.

ఫోను: 040–24070681, 7702234385

నోటు: ఇస్లామ్ మతానికి సంబంధించి ఎటువంటి సందేహాలకైననూ మరియు మన జీవితానికి సంబంధించిన విషయాల పై సందేహాలనూ రాత పూర్వకంగానైనా లేక ఫోను ద్వారా అయినా అడిగి తెలుసుకోవచ్చు. మీరు కోరిన వాటి జవాబులను పత్రిక లో ప్రచురించబడతాయి లేక మీరు కోరితే ఫోనులోనే సందేహాలను నివృత్తి చేయబడతాయి. ఫోను నెంబర్లు: 9030557865, 9848097866, 7702234385

సంపాదకీయం

జ్ఞానం రెండు రకాలు. ఒకటి ఈ ప్రాపంచికం మరియు రెండవది పరలోకానికి చెందినది. జ్ఞానం అనేది ప్రాపంచికమైనా లేక పరలోకనిదైనా సరే, మానవునికి గౌరవమర్యాదులు మరియు ఒక ప్రత్యేకమైన హోదాను కల్పిస్తుంది. ప్రాపంచిక జ్ఞానం ఇహలోకం యొక్క హద్దుల వరకే ఉంటుంది. దీనికి వ్యతిరేకంగా పరలోకపు జ్ఞానం ఇహలోకంలోనూ మరియు పరలోకంలోనూ అవమానల నుండి కాపాడుడమేకాక గౌరవమర్యాదలను కల్పిస్తుంది.

ఒక సారి ఆలోచించండి! దేని వల్ల ప్రప్రథమ మానవుడైన ఆదమ్ అలైహిస్సలామ్ గారిని దైవదూతలకన్నా ఎక్కువ హోదా కల్పించింది? దేని వల్ల మానవుడు ఈ సృష్టిలోకెల్లా ఉత్తముడయ్యాడు? దేని వల్ల అల్లాహ్, మానవుడను తన దౌత్యాధికారిని (దూతను) చేసాడు ? ఆలోచిస్తే అర్థమయ్యేది ఒక్కటే. అదే జ్ఞానం.

ఎప్పుడైతే సర్వలోకాల సృష్టికర్త అయిన అల్లాహ్, దివ్య ఖుర్ఆన్‌ను అవతరింపజేసాడో, మొట్టమొదటగా జ్ఞానం మరియు దాని ప్రత్యేకతలను భోదించే వాక్యాలనే అవతరింపజేసారు. పరలోకపు జ్ఞానం యొక్క ప్రాముఖ్యతలను వివరిస్తూ ఎన్నో వాక్యాలు ఖుర్ఆన్‌లో మరియు ఎన్నో హదీసులలో ఉన్నాయి. అల్లాహ్ తన దివ్య ఖుర్ఆన్‌లో ఇలా ప్రవచించారు,

قُلْ هَلْ يَسْتَوِي الَّذِينَ يَعْلَمُونَ وَالَّذِينَ لَا يَعْلَمُونَ

కుల్ హల్ యస్‌తవిల్లజీన య**త్**లమూన వల్లజీన లా య**త్**లమూన్ (పా23రుకూ15)

అనువాదం: ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్)! మీరు ఇలా భోదించండి, జ్ఞానులు మరియు అజ్ఞానులు ఒకటి కారు.

ఎలాగైతే ఏకత్వం మరియు బహుదైవారాధన ఒకటి అవ్వవో, ఎలాగైతే సుభోదనలు మరియు చెడుభోదనలు ఒకచోట ఇమడలేవో, ఎలాగైతే ప్రేమానురాగాలను మరియు శత్రుత్వాన్ని ఒకేదగ్గర ఉంచలేమో, ఎలాగైతే వాస్తవం మరియు అవాస్తవం ఒకటి కాదో అలాగే జ్ఞానులు మరియు అజ్ఞానులు ఎన్నటికీ ఒకటి కారు.

ఒక హదీసులో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా భోదించారు, “ఫజ్లుల్ ఆలిమి అలల్ ఆబిది క ఫజ్లుల్ కొమరి లైలతుల్ బదరి అలా సాఇరిల్ కవాకిబ్”

అంటే జ్ఞానుల హౌదా మరియు గొప్పతనం ఒక ఆబిద్ అంటే ఎల్లప్పుడూ ప్రార్థనలు చేసే వాని కంటే ఎంతగా ఎక్కువంటే పూర్ణచంద్రుని గొప్పతనం తారల ముందు ఎలాగో అలాగ న్నమాట.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ గారి నివేదిక ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా భోదించారు, "ఇతర మోమిన్‌ల కంటే జ్ఞానులు 700 రెట్లు ఎక్కువ పు ణ్యం కలిగి ఉంటారు మరియు ప్రతి తరగతి మధ్య దూరం 500 ఏళ్ళు ప్రయాణించగలిగే దూరం అన్న మాట".

పాఠకులారా! ఈ రోజుల్లో విశ్వాసులమైన మనందరం మన పిల్లలను ఇస్లామీ జ్ఞాన ం నుండి దూరం చేస్తున్నాము మరియు చిన్నారులకు అఫ్రంగీ చదువులు చదివిస్తున్నాము. ఇది ఆ షైతాను పనే. ఆ షైతాను ఎవరైతే ఆదమ్ అలైహిస్సలామ్ యొక్క సంతానాన్ని నరక ంలోకి పంపించి తీరుస్తానని ప్రగల్భాలు పలికాడో, ఇస్లాం యొక్క శత్రువో, మన ఇస్లామీ సమాజానికి శత్రువో, మన సంస్కృతి సాంప్రాదాయాల శత్రువో, మన విశ్వాసుల స్వభావాని కి శత్రువో, మన విశ్వాసాల శత్రువో–వాడు తాను రూపొందించిన అందమైన వలలో బం ధించి ఇస్లామీ విశ్వాసాలనుండి దూరం చేస్తున్నాడు.

గుర్తుంచుకోండి! మనము మన చిన్నారుల మంచిని కోరుకుంటున్నట్లు అయితే కను క వాళ్ళకి ఇస్లామీ జ్ఞానాన్ని నేర్పించండి. ఎందుకంటే మన ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా పేర్కొన్నారు, 'యస్తగ్‌ఫిర్ లిల్ ఆలిమి మా ఫిస్ సమావాతి వ ల్ అర్‌జ్' అంటే ఈ భూమి ఆకాశాలలో ఎన్ని వస్తువులైతే ఉన్నాయో, అవి అన్నీ ఇస్లామీ జ్ఞానుల కోసం ప్రార్థిస్తూ ఉంటాయి. ఇస్లామీ పండితుల కోసం దైవదూతలు కూడా ప్రార్థి– స్తూ ఉంటారు. ఇస్లామీ పాండిత్యం కలిగి ఉన్న వారి కొరకు జిన్నాత్‌లు కూడా ప్రార్థనలు చే స్తూ ఉంటాయి. ఇస్లామీ పండితుల కోసం కీటకాలు కూడా ప్రార్థిస్తూ ఉంటాయి. ఇస్లామీ పండితుల కోసం సముద్రాలలో ఉండే జలచరాలు కూడా ప్రార్థిస్తూ ఉంటాయి. ఇస్లామీ ప ండితుల కోసం భూమి మరియు ఆకాశాలు కూడా ప్రార్థిస్తూ ఉంటాయి.

ఇంత జరుగుతున్నా విశ్వాసులు, పడమటి సంస్కృతి యొక్క ఊబిలో కూరుకుపోతూ మన ఇస్లామీ మతభోదనలను మరియు ఇస్లామీ సంస్కృతులను మసి చేసి పెడుతున్నాము. వాస్తవంగా మనము ఈ రోజుల్లో ఆచరించిన ఇస్లామీ భోదనలు మన ప్రవక్త సల్లల్లాహు

అలైహి వసల్లమ్ గారి అనుచరులు ఆచరించినట్లుగా, మన సమాజం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి సమాజంగా, మన క్యారెక్టర్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి అనుచరుల గుణగణాల లాగా ఉండి ఉండాలి. కానీ ఇప్పుడు అన్నీ వాస్తవానికి విరుద్ధంగా ఉంటున్నాయి.

ప్రియమైన విశ్వాసులారా! అబుల్ అస్వద్ రెహ్మతుల్లాహి అలైహ్ అనే ఒకానొక పుణ్యాత్ములు ఇలా అన్నారు, 'జ్ఞానపరిజ్ఞానం కంటే గౌరవ ప్రదమైనది ఏదీ లేదు. చక్రవర్తులు ప్రజలను పాలిస్తుంటారు. కానీ పండితులు చక్రవర్తులపైనే పాలిస్తుంటారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజియల్లాహు అన్హు గారు, 'సర్వలోకాల అధిపతి అయిన అల్లాహ్ హజ్రత్ సులైమాన్ అలైహిస్సలామ్ గారికి మూడింటిలో ఏదైనా ఇష్టమైన ఒకదానిని కోరుకొమ్మని ఇచ్చికను (వరం) ఇచ్చారు. ఆ మూడు జ్ఞానం, సంపద మరియు సామ్రాజ్యం. అప్పుడు హజ్రత్ సులైమాన్ అలైహిస్సాలాతు వస్సలామ్ గారు జ్ఞానాన్ని కోరుకున్నారు. కానీ ప్రభువైన అల్లాహ్, జ్ఞానంతో పాటుగా సంపద మరియు సామ్రాజ్యాన్ని కూడా ప్రసాదించారు.

ఈ లోకంలో కనుక మనము మన పిల్లలకు ఇస్లామీ జ్ఞానన్ని ఇచ్చినట్లైతే కనుక పరలోకంలో వీళ్ళే మన కోసం పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెడతారు. ఒకతను తనకు పిల్లలు పుడితే ఆ పిల్లలకు ఇస్లామీ జ్ఞానం ఇవ్వదలిచారు. కానీ అతడికి పిల్లలు పుట్టలేదు. దేవుడి దయ వల్ల అతడి భార్య గర్భవతి అయిన సమయంలో అనారోగ్యానికి గురయ్యాడు మరియు ఈ స్థితిలోనే ఈ లోకాన్ని విడిచి వెళ్ళిపోయాడు. మరణించే ముందు అతడ్ను "కొడుకు పుడితే కనుక వాడిని ఇస్లామీ పండితుడను చేయండి" అని వీలునామా చెప్పి వెళ్ళిపోయాడు. అల్లాహ్ యొక్క దయవల్ల కొడుకే పుట్టాడు. అలా కొన్ని రోజుల తరువాత మరొకతను ఆ మరణించినవానిని నరకంలో శిక్ష అనుభవిస్తునట్లుగా కలలో చూసాడు. మరికొన్ని రోజుల తరువాత అతడు సుఖసంతోషాలు అనుభవిస్తూ స్వర్గంలో ఉండడాన్ని కలలో చూసాడు. ఆ కల గన్నవాడు కలల్లో 'నేను నిన్ను ఇంతకు ముందు చూడగా శిక్ష అనుభవిస్తూ ఉన్నావు. ఇప్పుడేమో సుఖసంతోషాలను అనుభవిస్తూ స్వర్గంలో ఉన్నావు. ఎలా?' అని ప్రశ్నించగా అతడు జావాబుగా, 'ఇవాళ నా భార్య కొడుకును మదరసాలో ఇస్లామీ జ్ఞానం నేర్పించడానికి చేర్చింది. ఇంకా నా కొడుకు ఇవాళ అల్లాహ్ యొక్క పేరుతో చదువును ప్రారంభించాడు. ఇందు వల్ల నన్ను క్షమించివేయడం జరిగింది' అని అన్నాడు.

యువకులారా! పైన వివరించిన సంఘటన నుండి మనము ఎంతో నేర్చుకో వలసి ఉంది. అలాగే మన పిల్లలకు ఇస్లామీ జ్ఞానాన్ని నేర్పించాలి. ఎందుకంటే ఒక పండితు ని కలములోని ఇంకు ఒకరకంగా ఆలోచిస్తే షహీద్ యొక్క రక్తం కంటే విలువైనది. హజ్రత్ హసన్ బస్రీ రెహ్మతుల్లాహి అలైహి గారు ఇలా అనే వారు, "పండితుల పెన్నులలోని ఇంక ును మరియు షహీదుల రక్తాన్ని కొలిస్తే కనుక ఇంకు యొక్క బరువే ఎక్కువగా ఉంటుంది. ఎలాగంటే, ఇస్లాం యొక్క జ్ఞానాన్ని నేర్చుకోవడమనేది ఒక ప్రార్ధన. జ్ఞానంతో కూడిన సం భాషణ జిహాద్ కంటే విలువైనది. జ్ఞానం కలిగినవాడు ఎన్నటికీ ఒంటిరి కాడు. జ్ఞానం ఉంట ప్రయాణం ఒంటరిగా చేయడమేనది కల్ల. అలాగే ఇజ్ఞానం ఇస్లాం యొక్క సరియైన దారిపై నడిపిస్తుంది. జ్ఞానంతోనే అల్లాహ్‌ను ప్రార్ధించే హక్కు సొంతమవుతుంది. జ్ఞానం ఇమామ్ అ యతే అమల్ (ఆచరణ) దాని వెనకాల నడుస్తుంది.

దివ్య ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఈ విధంగా ప్రవచించారు, "యా అయ్యుహల్లజీన ఆమ నూ అతీఉల్లాహ వ అతీఉర్రసూల వ ఉలిల్ అమ్రి మిన్‌కుమ్" అంటే 'ఓ విశ్వాసులారా! అ ల్లాహ్ మరియు అతని రసూల్ ప్రకారం ఆచరించండి మరియు మీ లోని ఉలుల్ అమ్రుల– ను. (ఇక్కడ ఉలుల్ అమ్ర్ అంటే ఉలామా అని అర్ధం. ఎందుకంటే హజ్రత్ జాబిర్ బిన్ అ బ్దుల్లాహ్ రజియల్లాహు అన్హు గారి తఫ్సీర్‌లో, అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజియల్లాహు అన్హు గారి తఫ్సీర్‌లో, హజ్రత్ ముజాహిద్ రెహ్మతుల్లాహి అలైహ్ గారి తఫ్సీర్‌లో, హజ్రత్ అతా బిన్ అబీ రుబా గారి తఫ్సీర్‌లో, హజ్రత్ ఇమామె రాజీ మరియు హజ్రత్ హసన్ బస్రీ రెహ్మ తుల్లాహి అలైహిమ్‌ల తఫ్సీర్‌లలో ఈ విషయాన్నే ఇలాగే చెప్పబడింది)

ఇంత వివరంగా భోదించినా కూడా మనకు ఇస్లామీ జ్ఞానాన్ని నేర్పించడంలో మరి యు నేర్చుకోవడంలో ఎందుకు సిగ్గు పడుతూ వెనుకడుగు వేస్తున్నామో అర్ధం కాదు. ఆలో చిస్తే అర్ధమయ్యేది ఏమిటంటే, షైతాను ఈ విషయమై మన మనసులలో అనుమానాలు నా టడమే అని అనిపిస్తుంది లేకపోతే మనలో ఉండవలసిన ఆశయాలు బలహీనంగా ఉండడ ం కూడా ఒక కారణం అయి ఉండవచ్చు.

ఓ నా అన్నదమ్ములారా! ఈ రోజుల్లో ఇస్లామీ పాండిత్యం యొక్క హొదాను ఎవరు గుర్తుపట్టలేకపోతున్నారు. వాస్తవానికి జ్ఞాన కిరణాలు మన సమాజంలో పేరుకుపోయిన కు ళ్ళును, చెడులను, నిజాలను తారుమారు చేసే అన్యాయాలను తొలిగించి వేస్తాయి. ఈ పా

ండిత్యమే అల్లాహ్ యొక్క సన్నిధికి చేర్చగలదు. ఇప్పటి వరకు జరిగిందేదో జిరిపోయింది. ఓ అల్లాహ్! ఇప్పటికైనా మాకు ఇస్లామీ జ్ఞానం యొక్క విలువను తెలుసుకుని దానిని నేర్చుకునేలా దీవించు. ఆమీన్

కూర్పు

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

==========

జుమా నమాజు యొక్క ప్రాముఖ్యం

హజ్రత్ తారిక్ బిన్ షిహాబ్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు, 'జుమా నమాజు సామూహికంగా (జమాతుతో) చదవడం ప్రతి ముస్లిమ్ పై తప్పని సరి విధి. ఈ విధి నుండి నలుగురికి మినహాయింపు వుంది. ఒకటి బానిస, రెండు స్త్రీలు (వీరి పై జొహర్ నమాజు యధావిధిగా విధి చేయబడింది), మూడు యవ్వనానికి చేరని బాలుడు, నాలుగు తీవ్రమైన అనారోగ్యం పాలైనవారు (ఎవరైతే జమాతు వరకు వెళ్ళలేరో). (అబూ దావూద్)

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు, 'గత్యంతరం లేని స్థితిలో తప్ప ఏ వ్యక్తి అయినా జుమా నమాజు విడిచి పెట్టినట్లు అయితే ఎలాంటి మార్పులు చేర్పులకు అవకాశం లేని అల్లాహ్ రిజిస్టరులో అతని పేరు 'మునాఫిక్' (కపటి)గా రాయబడుతుంది. (ముస్నదె షాఫయీ)

హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు జుమా రోజున నమాజుకు వెళ్ళేముందు గోళ్ళు మరియు మీసాలు కత్తిరించేవారు. (తబ్రానీ)

ఖుర్ఆన్ ప్రవచనాలు

ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్ దామత్ బరకాతుహుమ్

సూరతుల్ జిల్జాల్

ఈ సూరహ్ మక్కీ అంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మక్కా నగరములో ఉండగా అవతరించింది. ఖుర్ఆన్ వరుసక్రమం ప్రకారము 101వది. ఇందులో 11 ఆయత్‌లు మరియు 1 రుకూ ఉన్నాయి.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్. بِسْمِ اللَّهِ الرَّحْمَـٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడు మరియు అత్యంత దయామయుడైన అల్లాహ్ పేరుతో మొదలుఎడుతున్నాను.

الْقَارِعَةُ ﴿١﴾ 1. అల్ **కారిఅహ్**,

(గుర్తుకు తెచ్చుకో) ఆ సంఘటన ఏదైతే గుండెలను పిండివేస్తుందో,

مَا الْقَارِعَةُ ﴿٢﴾ 2. మల్ **కారిఅహ్**.

గుండెలను పిండివేసే ఆ సంఘటన ఏమిటి?

وَمَا أَدْرَاكَ مَا الْقَارِعَةُ ﴿٣﴾ 3. వ మా అద్‌రాక మల్ **కారిఅహ్**.

మరియు నీకేం తెలుసు ఆ గుండెలను పిండివేసే సంఘటన గురించి?

يَوْمَ يَكُونُ النَّاسُ كَالْفَرَاشِ الْمَبْثُوثِ ﴿٤﴾

4. యౌమ యకూనున్నాసు కల్ ఫరాషిల్ మబ్‌సూస్,

ఏ రోజైతే మానవులందరూ చెల్లాచెదురైనా చిమటల్లాగా (వర్షా కాలంలో ఎగురే రెక్కల చీమల్లాగా) అయిపోతారో (చూడడానికి అనిపిస్తారో),

وَتَكُونُ الْجِبَالُ كَالْعِهْنِ الْمَنفُوشِ ﴿٥﴾

5. వ తకూనుల్ జిబాలు కల్ ఇహ్‌నిల్ మన్‌ఫూష్.

మరియు పర్వతాలు ఏకిన దూదిపింజాల వల్లే అయిపోతాయో (అంటే గాలిలో ఎగిరిపోతాయో)

فَأَمَّا مَن ثَقُلَتْ مَوَازِينُهُ ﴿٦﴾

6. ఫ అమ్మా మన్ సకులత్ మవాజీనుహ్,
ఇక ఇప్పుడు ఎవరి పళ్ళెం బరువుగా ఉంటాయో,

فَهُوَ فِي عِيشَةٍ رَّاضِيَةٍ ﴿٧﴾ 7. ఫహువ ఫీ ఈషతిర్ రాజియహ్.

వాళ్ళు కోరుకున్నట్లుగా వారి జీవితం ఉంటుంది.

وَأَمَّا مَنْ خَفَّتْ مَوَازِينُهُ ﴿٨﴾ 8. వ అమ్మా మన్ ఖొఫ్ఫత్ మవాజీనుహూ,

జురియు ఎవరి పళ్ళెం తేలిగ్గా ఉంటాయో,

فَأُمُّهُ هَاوِيَةٌ ﴿٩﴾ 9. ఫ ఉమ్ముహూ హావియహ్.

వాళ్ళ ఉండే చోటు ఒక చాలా చాల లోతైన గుంట (నరక పాతాళము) అవుతుంది.

وَمَا أَدْرَاكَ مَا هِيَهْ ﴿١٠﴾ 10. వ మా అద్రోక మాహియహ్.

మరియు నీకు ఏమి తెలుసు ఆ లోతైన గుంట ఏమిటి అని?

نَارٌ حَامِيَةٌ ﴿١١﴾ 11. నారున్ హామియహ్.

ఒక మండే అగ్ని (తో కూడుకున్నది).

==========

సూరతుల్ తకాసుర్

ఈ సూరహ్ మక్కీ అంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మక్కా నగరములో ఉండగా అవతరించింది. ఖుర్ఆన్ వరుసక్రమం ప్రకారము 102వది. ఇందులో 8 ఆయత్‌లు మరియు 1 రుకూ ఉన్నాయి.

بِسْمِ اللَّهِ الرَّحْمَـٰنِ الرَّحِيمِ బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్.

అనంత కరుణామయుడు మరియు అత్యంత దయామయుడైన అల్లాహ్ పేరుతో మొదలుఎడుతున్నాను.

أَلْهَاكُمُ التَّكَاثُرُ ﴿١﴾ 1. అల్ హాకు ముత్తకాసుర్,

ఒకడి కంటే మరొకడు ఎక్కువగా (ఇహలోకపు సుఖాలను) సంపాదించాలన్న అత్యాశ మిమ్మల్ని ఏమరుపాటులోకి పడివేసింది, (1)

(1) అంటే, ఈ ప్రాపంచిక సుఖాలను సమకూర్చే ధ్యాసలో పడి, నువ్వు పరలోకాన్ని మరిచిపోయావు.

حَتَّىٰ زُرْتُمُ الْمَقَابِرَ ﴿٢﴾ 2. హత్తా జుర్తుముల్ మకాబిర్.

ఎప్పటివరకంటే, నువ్వు చివరకు స్మశానానికి కూడా చేరిపోతావు.

كَلَّا سَوْفَ تَعْلَمُونَ ﴿٣﴾ 3. కల్లా సౌఫ తఅలమూన్,

అలా ఎట్టి పరిస్థుతులలో జరగకూడదు, నీకు తొందర్లో అంతా తెలిసిపోతుంది,

ثُمَّ كَلَّا سَوْفَ تَعْلَمُونَ ﴿٤﴾ 4. సుమ్మ కల్లా సౌఫ తఅలమూన్.

మళ్ళీ (విను) ఎట్టి పరిస్థుతులలో జరగకూడదు, నీకు తొందర్లో అంతా తెలిసిపోతుంది,

كَلَّا لَوْ تَعْلَمُونَ عِلْمَ الْيَقِينِ ﴿٥﴾

5.కల్లా లౌ తఅలమూన ఇల్మల్ యకీన్.

అలా ఎన్నటికీ జరగదు, నీవు కనుక కచ్చితమైన జ్ఞానం కలిగిఉంటే కనుక (అలా జిరిగేదే కాదు).

لَتَرَوُنَّ الْجَحِيمَ ﴿٦﴾ 6. లతరౌవున్నల్ జహీమ్,

నమ్ము! నీవు తప్పకుండా నరకాన్ని చూస్తావు, (2)

(2) ఎవరైతే స్వర్గానికి వెళతారో, వారికి కూడా నరకం చూపించబడుతుంది, వాళ్ళకి స్వర్గం యొక్క విలువ తెలియడానికి. (చూడండి సూరహ్ మర్యమ్, ఆయత్: 71)

ثُمَّ لَتَرَوُنَّهَا عَيْنَ الْيَقِينِ ﴿٧﴾ 7. సుమ్మ లతౌరవున్నహా ఐనల్ యకీన్,

మళ్ళీ చెబుతున్నాను! నీవు (వంద శాతం) నమ్మకంగా కచ్చితంగా చూస్తావు,

ثُمَّ لَتُسْأَلُنَّ يَوْمَئِذٍ عَنِ النَّعِيمِ ﴿٨﴾

8. సుమ్మ లతుస్ అలున్న యౌమిజిన్ అనిన్ నయీమ్.

తిరిగి ఆ రోజు నీతో (అల్లాహ్ ప్రసాదించిన) వరాల గురించి (వాటి హక్కుల పరంగా వాటిని ఏమి చేసావు అని) అడగడం జరుగుతుంది. (3)

(3) అంటే, ఇహలోకంలో ప్రసాదించబడిన వరాలకు అల్లాహ్ తాలా యొక్క కృతజ్ఞతా పూర్వకంగా ఏమి చేసావు? మరియు ఆ అల్లాహ్ తాలా యొక్క మాట ఎంత వరకు విన్నావు?

మనందరి ఆఖరు ప్రవక్త హజ్రత్ **ముహమ్మద్** సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి

జీవిత చరిత్ర

ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్
నాజిమ్ ఇదారా అషఫుల్ ఉలూమ్ హైదరాబాదు

మదీనా వారి ఎదురు చూపులు

మక్కా నుండి ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు బయలు దేరిన సంగతి మదీనా వారికి తెలిసిపోయింది. వారు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి రాక కోసం కళ్ళలో ఒత్తులు పెట్టుకుని చూడసాగారు. అందరి ఇళ్ళలో పండగ వాతావరణమే. వారు ఉదయాన్నే నమాజు చదివి, జనావాసం నుండి బయటకు వచ్చి మక్కా నుండి వచ్చే దారి వైపు చూస్తూ ఉండిపోయేవారు. సూర్యుడు పైకి వచ్చేవరకు వేచి చూసి, ప్రయాణీకులు కనిపించకపోయేసరికి తిరిగి వెళ్ళిపోయేవారు.

ఒక రోజు వాళ్ళు వేచి చూసి వెళ్ళిన తరువాత ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు, వారి తోటి ప్రయాణీకులు అక్కడకు చేరారు. రోజూ, మదీనా వారి ఆత్రుత, ఆసక్తి గమనించే ఒక యూదుడు, మొట్టమొదటి సారిగా ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లం** గారిని, ప్రయాణీకులను చూసి ఒక కొండ పైకి ఎక్కి, "ఓ మదీనా వాసులారా! మీరు ఎవరి కోసమైతే ఎదురు చూసేవారో , వారు వచ్చేసారు" అని అరిచారు. అది విన్న మదీనా వారు సంతోషం ఆపుకోలేక పరిగెత్తుకుంటూ వచ్చారు. పెద్దలను చూసి పిల్లలు కూడా ఆనందంతో పాటలు పాడుతూ పరుగులు తీసారు. (56) ఆ రోజు 12 రబీయుల్ అవ్వల్, సోమవారం, మధ్యాహ్న సమయం.

.56వారి పాటలు చాలా ప్రసిద్ధి చెందినవి.

طلع البدر علينا من ثنيات الوداع ، وجب الشكر علينا مادعا لله داع
ايها المبعوث فينا جئت بالامر المطاع

అంటే" ,సెలవు కొండలఆ .పై నుండి మా పై పూర్ణ చంద్రుడు ఉదయించాడు " తో ప్రార్ధన అల్లాహ్ ఎప్పటివరకైతే ,గౌరవించడం మా విధి (ప్రవక్తని)అనుగ్రహాన్ని ిరు తీసుకువచ్చిన మతాన్ని !ఓ మా మధ్యకు పంపబడిన ప్రవక్తా ,చేసేవారు ఉంటారో .పాటించడం మా ధర్మం

సుబహానల్లాహ్ ఈ రోజుల్లో !అరాధించేవారు-ఎ-మీలాద్ ,నబీ యొక్క ఉత్సాహాన్ని తెలియచేయడానికి కొత్త కొత్త పద్ధతులు సృష్టిస్తున్నారుచివరకు పరాయి . .తులను కూడా పాటించడానికి వెనుకాడట్లేదువారి పద్ధమదీనాలోని నిజమైన ఆరాధకులనుండి మరియు వారి పిల్లల నుండి నేర్చుకోవాలి ప్రవక్త . **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు వస్తున్న ఆనందాన్నిపొంగుకొస్తున్న ఉత్సాహాన్ని , వాటిలో కూడా ప్రవక్త .తమ కవిత్వాల ద్వారా తెలిజేసారు**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి విలువను.వారిని ఆరాధించవలసిన విషయాన్ని గుర్తుచేసారు ,

కుబాలో దర్శన భాగ్యం

ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు మదీనాలో మొట్టమొదటి సారిగా 'బనీ ఉమర్ బిన్ ఔఫ్' గారుండే 'కుబా' అనే ప్రదేశంలో బస చేసారు. ఈ ప్రదేశం జనావాసాలకు దూరంగా ఉండేది. ఇక్కడే ఉండి కలవాలనుకున్నవారికి కలిసే అవకాశాన్ని ఇచ్చారు. ఇక్కడే ఒక మసీదు కూడా కట్టించారు. ఇక్కడ ఉన్నప్పుడే హజ్రత్ అలీ **రజియల్లాహుఅన్హు** కూడా వచ్చి కలిసారు. ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు ఇక్కడ 14 రోజులు ఉన్న తరువాత జనావాసంలోకి వేళ్ళారు. "బనూ సలీమ్" అనే బస్తీకు చేరేసరికి మధ్యాహ్న సమయం అయ్యింది. అక్కడ ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు ఇస్లాంలోని మొట్టమొదటి 'జుమా' నమాజు, 100 మంది ముస్లింలతో చదివించారు. (57) ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి ఆజ్ఞ ప్రకారం మదీనాలో జుమ్మా ఇంతకు ముందు నుంచే హజ్రత్ అబూ అమామ రజియల్లాహుఅన్హు గారు చదివిస్తున్నారుదీనిని మొదటి జుమ్మా ఎందుకంటారంటే . ప్రవక్తసల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి న్యాయకత్వంలో మొదటి సారిగా చదవబడింది.

జుమా మొదటి ఉపన్యాసం -

ఇస్లాంలోని ఈ మొదటి ఉపన్యాసం ఎట్లా చూసిననూ ముఖ్యమైనదే ఈ . ఉపన్యాసములో అల్లాహ్ యొక్క గొప్పతనాన్ని స్థుతించిన తరువాత ఇస్లాం యొక్క పునాదుల గురించి వివరించారు మరియు విగ్రహారాధకులకు తనకు ఎటువంటి

సంబంధం లేదని వివరించారుఅజ్ఞానం అనే చీకటిలో వెలుగుకై" ., అల్లాహ్, తనను ఒక వెలుగు కిరణాన్ని చేసి పంపించాడు" అని అన్నారు.

"ఎవరైతే అల్లాహ్ మరియు ఆల్లాహ్ యొక్క రసూల్ **సల్లల్లాహుఅలైహివసల్లమ్** యొక్క ప్రవచనాలను ఆచరించారో వారు ఉత్తీర్ణులు మరియు ఎవరైతే ఆచరించలేదో వారు భంగపడినవారవుతారుఅని ప "్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు అన్నారు. ఇంకా తన ఉపన్యాసంలో అల్లాహ్‌తో కలవడంపై, అల్లాహ్ యొక్క భయభక్తులను, పరలోక వాంఛను, చేసే పనులులో అల్లాహ్ యొక్క తృప్తిని పొందడం వంటివి మళ్ళీ మళ్ళీ గుర్తు పెట్టుకోవలసిందిగా కోరారు. (58) ఇది ఇస్లాంలో మొట్ట మొదటి జుమా మరియు మదీనాలో ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి మొదటి ఉపన్యాసంఈ ఉపన్యాసం పెద్ద పుస్తకాలలో చదవాల్సిన మరియు ఆలోచించాల్సిన . ఎందుకంటే .అవసరం ఎంతైనా ఉంది, పదమూడు సంవత్సరాలు ఇస్లాంలోకి ఆహ్వానించాక, కష్టాలను అనుభవించాక కూడా తనను ప్రేమించి, అనుసరించే వారి ముందు కూడా మక్కా విగ్రహారాధకుల గురించి ఒక్క మాట కూడా అనలేదుఅల్లాహు . మన ప్రవక్త !అక్బర్‌సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారికి ఎంత నిగ్రహమో **صلى الله عليه وسلم** !

మదీనాకు రాక

జుమ్మా నమాజు చదివిన తరువాత ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు మదీనా వచ్చినంత వైభవంగా చరిత్రలోనే ఎవరూ వచ్చి ఉండరు. ప్రజలు వారికి **(సల్లల్లాహుఅలైహివసల్లమ్)**ఆయన మీద ఉన్న గౌరవంతో) , అభిమానంతోబ్రహ్మరధం ((59) .పట్టారు మదీనాలో వారితో **(సల్లల్లాహుఅలైహివసల్లమ్)** పాటు నడుస్తూ, "అల్లాహ్ యొక్క ప్రవక్త వచ్చారు, అల్లాహ్ యొక్క ప్రవక్త వచ్చారుఅంటూ నినాదాలు " .చేయసాగారు

.59హదబియ్య ఒప్పందం జరిగిన రోజున ఖురైష్ వారి ప్రతినిధులలో ఉర్వ బిన్ " ప్రవక్త .అని ఒకతను ఉన్నాడు "యూసుఫ్ సకఫిసల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి మీద వారి అనుచరులైన సహాబీ రజియల్లాహుఅన్హుమ్ చూపించిన ప్రేమాభిమానాలను మరియు చేసిన గౌరవాన్ని చూసి ఈ విధంగా చెప్పకుండా ఉండలేక పోయాడునేను " .

(రోమ్ మహారాజు) కైసర్, కిస్రాషా హబ్) మరియు నజ్జాషీ (ఇరాన్ మహారాజు) పేను ఎవరినీ !దేవునిపై ఒట్టు వేసి చెబుతున్నాను .కొలవులకు వెళ్ళాను (మహారాజు ఇంతగా ప్రేమించేవాళ్ళను, సైగ చేస్తే ప్రాణాలను సైతం అర్పించేవాళ్ళను చూడనేలేదు ఎంతగా ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివసల్లమ్ ను వారి అనుచరలు రజియల్లాహుఅన్హుమ్ ప్రేమిస్తారో మరియు గౌరవిస్తారోఆయన ఉమ్మితే వారి . ఆయన .నేలపై కనీసం పడనీయరు .అనుచరులు తమ చేతులతో ఒడిసి పట్టుకుంటారు వెంట్రుక పడితే వారు దానిని తీసుకుని దాచిపెట్టుకుంటారుమొదలైనవి...

(3/197 ఇబ్నె హిష్షామ్)

ప్రతీ ఇంట్లోంచి ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారిని పొగుడుతూ పాటలు వినిపించసాగాయి చివరకి పిల్లలు కూడా ప్రవక్త .**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారిని పొగుడుతూ పాటలు పాడ సాగారు. يا محمد! يا رسول الله! يا محمد! يا رسول الله

"ఓ ముహమ్మద్ఓ ! అల్లాహ్ యొక్క ప్రవక్త "మదీనాలోని ప్రతీ వారు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు తమ ఇంటికి అతిధిగా రావాలని కోరుకునేవారు కానీ ప్రవక్త . **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు,"నేను ఎక్కిన ఒంటె అల్లాహ్ చేత ఆజ్ఞాపించబడినదిఎక్కడైతే . అది ఆగుతుందో, అదే నేను ఉండే చోటువరకు ఒక .తిరస్కరించేవారు అని చెప్పి సున్నితంగా " .(ప్రస్తుతం మదీనాలో ప్రవక్తగారి మసీదు పీఠము ఉన్న చోట) చోట ఆగిందిదాని ఎదురుగా ఉన్న హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారీ **రజియల్లహుఅన్హు** గారి రెండస్థుల ఇంట్లో ఉండసాగారు ప్రవక్త .**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు వచ్చిపోయేవారికి సౌకర్యంగా ఉంటుందని క్రింది వాటాలో ఉండసాగారు మరియు భార్యాపిల్లలను పై అంతస్థులో ఉంచారు.

మంచి పని - పనికి రాకుండా పోదు

అసలు ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు, హజ్రత్ అబు అయ్యుబీ **రజియల్లహుఅన్హు** ఇంట్లో కాదు, తమ సొంత ఇంట్లోనే ఉండసాగారు అంటే అతిసయోక్తి కాదేమో. అది ఎలాగంటే,

పూర్వం మహారాజు, తుబ్బా, ఒకసారి ప్రయాణం సాగిస్తూ మదీనా వైపు నుండి వెళ్ళసాగారు. మదీనాకు దగ్గరలో ఒక చోట విడిది చేసారు. అప్పుడు ఆయనతో పాటూ చాలా మంది జ్ఞానులు ఉన్నారు. వారు, అల్లాహ్ పంపిన పుస్తకాల జ్ఞానంతో అప్పుడు ఉన్న ప్రదేశానికి ఆఖరి ప్రవక్త వస్తారని చెప్పారు. అప్పుడు చక్రవర్తి ఇంకా కొన్ని రోజులు అక్కడే ఉండి)ఆ రోజుల్లోనే(ఒక రెండస్తుల భవనాన్ని కట్టించాడు మరియు ఒక ఉత్తరము ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి పేరు మీద రాసి, అప్పుడు ఆ ఊరిలో ఉన్న ఒక పెద్ద మనిషికి ఇచ్చి ఆఖరి ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు వస్తే కనుక ఇవ్వమని ఇచ్చాడు.

ఆ లేఖలో, " మీ పైన నేను విశ్వాసముంచుతాను. మీరు వచ్చే సమయానికి నేను కనుక బ్రతికి ఉంటే, మీకు సహాయపడతాను. మీ కోసమే ఈ ఇంటిని కట్టించాను. ఈ కానుకను స్వీకరించండి" అని రాసారు.

ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు ఏ ఇంట్లో అయితే ఉండసాగారో అది చక్రవర్తి 'తుబ్బా' కట్టించిందేనని మరియు హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి **రజియల్లహుఅన్హు** ఆ లేఖ ఇచ్చిన పెద్దాయన వంశానికి చెందిన వారేనని చెబుతారు.

యస్‌రిబ్‌మదీనా-

యస్‌రిబ్ అంటే రాళ్ళు నిండిన బంజరు భూమి అని అర్థం మదీనాలోని . వాతావరణం వల్ల వలస వచ్చినవారు అనారోగ్యం వల్ల కూర్చుని నమాజ్ చదవసాగారు . ఇదంతా గమనించిన ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు, అల్లాహ్‌ను వాతవరణం మరియు భూమిని జీవనం కొనసాగించడానికి వీలుగా మార్చమని ప్రార్థించారుఆ . ప్రార్థనను మన్నించి అల్లాహ్ యస్‌రిబ్‌ను సారవంతమైన భూమిగా మరియు వాతావరణాన్ని జీవనం కొనసాగించడానికి అనుకూలంగా మార్చారు.

ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు యస్‌రిబ్ పేరు మార్చాలని ప్రతిపాదించారు .**ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి అనుచరులు మరొక పేరు ప్రతిపాదించక, ఆ ఊరికి ఏళ్ళు .అని పిలవసాగారు (మదీనతుర్రసూల్)"ప్రవక్త గారి ఊరు" గడిచే కొద్దీ ఆ పేరు'మదీనా' అని స్థిరపడిపోయింది అల్లాహ్ తన ప్రియమైన ప్రవక్త .**

సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారి నగరానికి 'తొయ్యిబా' అనే పేరు కూడా పెట్టారని చెబుతారు.

యూదు జ్ఞానులు...

ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి దగ్గరకు అప్పుడప్పుడు యూదు జ్ఞానులు కూడా వచ్చేవారు అల్లాహ్ పంపిన పుస్తకాల ద్వారా వారికి ఆఖరి ప్రవక్త . **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి గురించి, ఆయన యొక్క వేషభాషల గురించి, అందరికంటే ఎక్కువగా తెలుసు .

ఎప్పుడైతే ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు తను అల్లాహ్ యొక్క ప్రవక్తనని ప్రకటించి మదీనా వలస వచ్చారో, అది నిజమా కాదా అని తెలుసుకోవడానికి ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి దగ్గరకు వచ్చేవారువచ్చీరాగానే ఆయనను . చూసి, ఆయనే అల్లాహ్ తరుపు నుండి వచ్చిన అఖరి ప్రవక్త అని నమ్మేవారు.

కానీ వచ్చిన వారిలో కొందరు తమ అదృష్టం వల్ల ఇస్లామ్ స్వీకరించేవారు మరికొందరు తమ దురదృష్టం వల్ల అధికారం, అంతస్తు, హోదా, గౌరవం మొదలైనవి అడ్డువచ్చి, నిజమని తెలిసినా, ఇస్లామ్ స్వీకరించడానికి వెనకడుగు వేసేవారు.

+++

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వైద్య జ్ఞానం

భోజనం చేసిన తరువాత వేళ్ళను శుభ్రపరచడం

హజ్రత్ కాబ్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు భోజనం చేసిన తరువాత తమ వేళ్ళను తమ నోటితో శుభపరిచేవారు.

వివరణ: అల్లామా ఇబ్నె కయ్యిమ్ గారు, 'భోజనం చేసిన తరువాత వేళ్ళను నోటితో శుభ్రం చేయడం వల్ల అరుగుదలకు తోడ్పడుతుంది' అని చెప్పారు. (ముస్లిమ్: 5296)

++

లా ఇలాహ ఇల్లా అంత సుబ్‌హానక ఇన్నీ కుంతు మిన జ్వోలిమీన్

ఇస్లామీ చరిత్ర–19

హజ్రత్ లూత్ అలైహిస్సలామ్

అల్లాహ్ యొక్క ప్రవక్తలలో పేరుప్రఖ్యాతలు గాంచిన ప్రవక్తలలో హజ్రత్ లూత్ అలైహిస్సలామ్ ఒకరు. వారి తండ్రిగారి పేరు హారాన్. వారు హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ గారి కంటే సుమారుగా 2000 సంవత్సరాల ముందు జన్మించారు. వారి పుట్టినిల్లు ఇరాక్‌లోని ప్రసిద్ధి గాంచిన బాబిల్ అనే పట్టణము. వారు హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారి అన్న కొడుకు మరియు వారి పై మొట్ట మొదటగా విశ్వాసం (ఈమాన్) ఉంచింది కూడా వారే. హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారే వీరిని చిన్నప్పటినుండి పెంచి పోషించారు.

ఎప్పుడైతే హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు ఇరాక్ నుండి వలస వెళ్ళారో , ఆ ప్రయాణంలో హజ్రత్ లూత్ అలైహిస్సలామ్ గారు కూడా తోడు ఉన్నారు. మిస్ర్ నుండి వాపసు అయిన తరువాత హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారు ఫలస్తీన్‌లోనే ఉండసాగారు కానీ హజ్రత్ లూత్ అలైహిస్సలామ్ గారు వలస చేసి ఉర్దున్ (అంటే షామ్‌నకు వెళ్ళిపోయారు).

ఆ ప్రదేశంలో కొన్ని మైళ్ళ దూరంలో డెడ్ సీని ఆనుకుని సుదూమ్ మరియు ఆ మూరహ్ అనే నగరాలు ఉండేవి. అక్కడ నివసిస్తున్న వారికి సరియైన దారి చూపించడానికి అల్లాహ్ తాలా హజ్రత్ లూత్ అలైహిస్సలామ్ గారికి ప్రవక్తత్వాన్ని ప్రసాదించి అక్కడకు పంపించారు.

హజ్రత్ లూత్ అలైహిస్సలామ్ గారి జాతి పై శిక్ష

సుదూమ్ ప్రజలు అవిధేయులు (మాట వినేవారు కారు), తిరుగుబాటు మనస్తత్వం కలిగినవారు మరియు పాపాత్ములు. ఆడవారితో కాకుండా మగవారితో తమ కోరికలను తీర్చుకోవడం మరియు బాటసారి వ్యాపారులను ఏమార్చి లూటీలు చేయడం మరియు అందరి మధ్యలోనే తప్పుడు పనులు చేయడం వాళ్ళకు అలవాటు అయిపోయింది.

హజ్రత్ లూత్ అలైహిస్సలామ్ గారు వాళ్ళను ఈ పాపాల నుండి దూరంగా ఉండమని మరియు అటువంటి నేరాలు చేయకూడదని భోదించేవారు. అల్లాహ్ తాలా యొక్క ప్రవచనాలను మరియు ఆదేశాలపై విశ్వసించండి అని భోదించారు. అల్లాహ్ యొక్క

శిక్ష గురించి హెచ్చరించారు. ఇంతచేసినా వాళ్ళు వీరి ఆదేశాలను పెడచెవిన పెట్టారు. అ
ంతేకాక ఆ నేరాలనుండి తప్పుకోవలసింది పోయి వాళ్ళు ప్రవక్త లూత్ అలైహిస్సలామ్
గారిని రాళ్ళతో కొడుతూ నగరము నుండి పంపించి వేస్తామని హెచ్చరించసాగారు. ఇం–
కా అల్లాహ్ యొక్క శిక్షను తెప్పించమని హేళణచేయసాగారు.

హజ్రత్ లూత్ అలైహిస్సలామ్ గారు ఎన్ని సార్లు నచ్చజెప్పినా వాళ్ళు తమ పాపా
ల నుండి దూరం కాలేదు. చివరకు అల్లాహ్ తాలా ఈ పాపపుజాతిని సమూలంగా భూ
మి నుండి చెరిపివేయడానికి తన దైవదూతలను పంపించారు. దైవదూతలు అందించిన
ఆదేశాల ప్రకారం హజ్రత్ లూత్ అలైహిస్సలామ్ గారు తన కుటుంబ సభ్యులను మరి
యు తన పై విశ్వసించిన వారిని తీసుకుని సిగ్ర్ నగరానికి వలస వెళ్ళిపోయారు. మరి
యు అదే రోజు ఉదయాన భయంకరమైన అరుపు సుదూమ్ వారందరినీ నాశనం చేసేసి
ంది. ఆ తరువాత హజ్రత్ జిబ్రాయీల్ అలైహిస్సలామ్ గారు సుదూమ్ నగరం మొత్తాన్ని
ఆకాశమంత ఎత్తుకు తీసుకువెళ్ళి తలక్రిందలుగా పడేసారు. అంతేకాక ఆకాశం నుండి
రాళ్ళు కురిపించి ఆ నగారాన్ని మరియు అందులో ఉండేవారిని నామరూపాలు లేకుండా
నాశనం చేసేసారు.

==========

అల్లాహ్ యొక్క మహిమలు – డెడ్ సీ

ఉర్దున్ దేశంలో ఒక చిన్న సముద్రం ఉంది. దానిని డెడ్ సీ అని అంటారు. అల్లా
హ్ తాలా హజ్రత్ లూత్ అలైహిస్సలామ్ గారి జాతి యొక్క నగరాలను తలక్రిందులుగా
చేసి ఒక లోతైన సముద్రంగా మార్చేసారు. ఆ సముద్రం యొక్క లోతు మిగతా సముద్రా
లకంటే 1300 అడుగుల లోతైనది.

ఆ సముద్రం యొక్క విశిష్టత ఏమిటంటే, ఏ ప్రాణి అందులో సజీవంగా ఉండదు
మరియు దానిలో ఎవరూ మునిగిపోరు. దీనికి వ్యతిరేకంగా మిగితా అన్ని సముద్రాలలో
జీవులు నివసిస్తూ ఉంటాయి మరియు ప్రాణం ఉన్నవీ మరియు ప్రాణం లేనివి కూడా
మునిపోతూ ఉంటాయి.

పెళ్ళి

ఇస్లామీ పరిభాషలో 2.3

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

పెళ్ళి యొక్క ముఖ్య అవసరం చెడుకార్యాలు మరియు అత్యాచారాల నుండి తమ ని తాము రక్షించుకునే ఒక రక్షణ కవచం. ఎందుకంటే నికాహ్ మరియు అత్యాచారం, ఈ రెండూ, యవ్వనపు కోరికలపై తమని తాము కాపాడుకోవడానికి మరియు సుఖప్రాప్తి కోసం చేసుకోబడతాయి. కానీ నికాహ్ అనుమతించబడిన పద్ధతి మరియు అత్యాచారం నిషేదించబడిన పద్ధతి ఇంకా పచ్చిగా చెప్పాలంటే జంతువులు చేసే కార్యమన్నమాట.

ఇస్లాం మతం మనందరికి నికాహ్ యొక్క ఆగ్నుూచ్చి మంచి కార్యం యొక్క దారిని సులువుగా చూపించి మొత్తం మానవత్వాన్ని తమరి మీద నిందలు మరియు వ ూనవజాతి యొక్క గౌరవ మర్యాదలను మట్టి పాలు కాకుండా మనందరిని రక్షించింది. మరియు సమాజంలో అత్యాచారాలు ప్రసక్తి కూడా తొలగిపోవాలని ఒక మంచి శుభ కార్యం బందోబస్తు చేసింది. నికాహ్ ప్రోత్సాహం మరియు ఒత్తిడి గురించి ఇస్లాం యొ క్క ధర్మభోదన గురించి మీరు తెలుసుకున్నారు.

ఇప్పుడు సిఫాహ్ యొక్క దూషణము మరియు చెడు గూరించి కూడా తెలుసుకో ండి. ఎందుకంటే ఇటువంటి చెడుకార్యాల నుండి అసహ్యించు కోవడానికి. సిఫాహ్ అ ంటే చెడు కార్యము. దీని గురించి వివరిస్తూ ఇస్లాం యొక్క విద్వాంసులు ఇలా తెలిపా రు. వ్యభిచారం, గే (ఒక పురుషుడు మరో పురుషునితో సంభోగించుట), హస్త ప్రయోగం వంటివి ఎక్కువగా ప్రాధాన్యం పొందినవి. వీటి వివరణలోకి వెళ్తే,

వ్యభిచారం యొక్క ఖండన ఖుర్ఆన్ మరియు హదీసులలో:

ఖుర్ఆన్‌లోని బనీ ఇస్రాయీల్ సూరహ్ యొక్క 32వ ఆయత్‌లో అల్లాహ్ తాలా ఇ లా భోదించారు, 'వ్యభిచారం దగ్గరకు కూడా వెళ్ళకండి. ఎందుకంటే ఇది చాలా

హేయమైనది మరియు చెడు దారి'.

ఇమామె కుర్తుబీ రెహ్మతుల్లాహి అలైహి గారు, 'ఇస్లామీ పండితులు ఏకగ్రీవంగా వ్యభిచారాన్ని ఒక చెడు కార్యముగా మరియు మహా పాపంగా పేర్కొన్నారు. వ్యభిచారం ఒక పాపమే కాక దానివల్ల మరెన్నో పాపాలు పుట్టడానికి కారణం అవుతుంది. ఉదాహరణకి, మరొకరి సంతానానికి వారసత్వం, వంశపరంపర మారిపోవడం, విరోధాలు, అసహ్యం వంటి పాపాలను పెరగడం వంటివి' అని అన్నారు.

అందువల్లే, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఒక గర్భవతిని ఒకరి ఇంటిముందు చూసి, తన అనుచరులతో ఇలా అడిగారు, 'ఈ ఇంటి వ్యక్తి గర్భవతితో సంభోగం చేయాలని అనుకుంటున్నాడు కాబోలు. దానికి జవాబుగా, 'అవును' అని చెప్పబడింది. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు, 'నా మనసు అతడిని ఎంతగా శపించాలని అనుకుంటున్నదంటే, ఆ శాపం వల్ల అతడి కలిగే శిక్ష సమాధిలో కూడా అతడిని వదలకూడదు' అని అన్నారు. (అల్ జామిఉల్ ఎహ్కాముల్ ఖుర్ఆన్: 5/185)

మరొక సంధర్భంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా అన్నారు, 'షిర్క్ తరువాత అల్లాహ్ వద్ద వ్యభిచారం కంటే మహా పాపం ఏదీ లేదు'. (తఫ్సీరుల్ ఖుర్ఆనుల్ అజీమ్: 3/38)

'ఏ వ్యక్తి అయితే వ్యభిచారం చేస్తాడో మరియు అల్లాహ్ తో క్షమాపణలు కూడా కోరుకోలేదో లేక అతని మీద ఇస్లామీ పరంమైన శిక్ష వేయలేదో ఆ వ్యక్తికి నరకంలో అగ్ని కొరడాలతో కొట్టే శిక్షను అమలు చేస్తారు' అని ఓలమాలు వివరించారు.

ఇలాగే హాజ్రత్ దావూద్ అలైహిస్సలామ్ గారి పై అవతరించిన గ్రంధమైన జబూర్‌లో ఇలా ఉన్నది, 'వ్యభిచారులకు నరకంలో వారి యొక్క మర్మాంగంతో వేలాడదీయబడుతూ ఇనుప కొరడాలతో శిక్షించబడుతారు. వాళ్ళు ఆ భాదను తట్టులేక మొరపెడుతూ ఉంటారు. అప్పుడు నరక దూత ఇలా అంటాడు, 'ఇప్పుడు మొరపెట్టి ఏమి లాభం. ఇహలోకంలో చాలా నిర్భయంగా వ్యభిచారం చేసేవారు కదా. అల్లాహ్ యొక్క భయం లేకుండా ఆ పాపాన్ని చేస్తూ తిరిగేవారు కదా'. (అజ్ జవాజిర్: 2/772)

దర్సె ఖుర్‌ఆన్

ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్ దామత్‌బరకాతుహుమ్

సూరతుల్ జిల్‌జాల్

యె సూరహ్ మక్కీ హై. ఇస్ మెఁ 11 ఆయతేఁ హైఁ ఔర్ 1 రుకూ హై. తర్‌తీబ్ కీ ఏతె బార్ సె యె 101 సూరహ్ హై.

بِسْمِ اللَّهِ الرَّحْمَـٰنِ الرَّحِيمِ **బిస్మిల్లాహిర్‌రహ్‌మానిర్‌రహీమ్.**

షురూ అల్లాహ్ కె నామ్ సె జొ సబ్ పర్ మెహెర్‌బాన్ హై, బహుత్ మెహెర్‌బాన్ హై.

﴿١﴾ الْقَارِعَةُ 1. అల్ **కారిఅహ్**,

(యాద్ కరొ) వొ వాకియా జొ దిల్ దొహ్లొకర్ రఖ్‌దేగా,

﴿٢﴾ مَا الْقَارِعَةُ 2. మల్ **కారిఅహ్**.

క్యా హై వొ దిల్ దొహ్లొనె వాలా వాకియా.

﴿٣﴾ وَمَا أَدْرَاكَ مَا الْقَارِعَةُ 3. వ మా అద్‌రాక మల్ **కారిఅహ్**.

ఔర్ తుమ్హెఁ క్యా మాలూమ్ వొ దిల్ దొహ్లొనె వాలా వాకియా క్యా హై?

﴿٤﴾ يَوْمَ يَكُونُ النَّاسُ كَالْفَرَاشِ الْمَبْثُوثِ

4. యౌమ ఉకూనున్నాసు కల్ ఫరాషిల్ మబ్‌సూస్,

జిస్ దిన్ సారె లోగ్ ఫైలె హువె పర్వానోఁ కీ తరహ్ హొఁ జాయేఁగె,

﴿٥﴾ وَتَكُونُ الْجِبَالُ كَالْعِهْنِ الْمَنفُوشِ

5. వ తకూనుల్ జిబాలు కల్ ఇహ్‌నిల్ మన్‌ఫూష్.

ఔర్ పహాడ్ ధున్కీ హువీ రంగీన్ ఊన్ కీ తరహ్ హొఁ జాయేఁగె.

﴿٦﴾ فَأَمَّا مَن ثَقُلَتْ مَوَازِينُهُ

6. ఫ అమ్మా మన్ఁ సకులత్ మవాజీనుహ్,

అబ్ జిస్ షక్స్ కె పళ్ళె వజనీ హొఁగె,

فَهُوَ فِي عِيشَةٍ رَّاضِيَةٍ ﴿٧﴾ 7. ఫహువ ఫీ ఈషతిర్ రాజియహ్.

తొ వొ మన్ పసంద్ జిందగీ మెఁ హొగా.

وَأَمَّا مَنْ خَفَّتْ مَوَازِينُهُ ﴿٨﴾ 8. వ అమ్మా మన్ ఖొఫ్ఫత్ మవాజీనుహూ,

ఔర్ వొ జిస్ కె పళ్ళె హల్కె హొఁగె,

فَأُمُّهُ هَاوِيَةٌ ﴿٩﴾ 9. ఫ ఉమ్ముహూ హావియహ్.

తొ ఉస్ కా ఠికానా ఏక్ గెహెరా గఢా హొగా.

وَمَا أَدْرَاكَ مَا هِيَهْ ﴿١٠﴾ 10. వ మా అద్రోక మాహియహ్.

ఔర్ తుమ్హెఁ క్యా మాలూమ్ కె వొ గెహెరా గఢా క్యా చీజ్ హై?

نَارٌ حَامِيَةٌ ﴿١١﴾ 11. నారున్ హామియహ్.

ఏక్ దెహెక్తీ హువీ ఆగ్.

==========

సూరతుల్ తకాసుర్

యె సూరహ్ మక్కీ హై. ఇస్ మెఁ 8 ఆయతేఁ హైఁ ఔర్ 1 రుకూ హై. తర్తీబ్ కీ ఏతె బార్ సె యె 102 సూరహ్ హై.

بِسْمِ اللَّهِ الرَّحْمَـٰنِ الرَّحِيمِ బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్.

షురూ అల్లాహ్ కె నామ్ సె జొ సబ్ పర్ మెహెర్బాన్ హై, బహుత్ మెహెర్బాన్ హై.

أَلْهَاكُمُ التَّكَاثُرُ ﴿١﴾ 1. అల్ హాకు ముత్తకాసుర్,

ఏక్ దూసె సె బడ్ చెడ్ కర్ (దునియా కా ఐష్) హాసిల్ కర్నె కి హివస్ నె తుమ్హెఁ గఫ్లత్ మెఁ డాల్ రఖా హై, (1)

(1) యానీ దునియా సమేట్నె కి ధున్ మె లగ్ కర్ తుమ్ ఆఖిరత్ కొ భూలె హువె హొ.

حَتَّىٰ زُرْتُمُ الْمَقَابِرَ ﴿٢﴾ 2. హత్తా జుర్తుముల్ మకాబిర్.

యహాఁ తక్ కె తుమ్ కబరస్తానోఁ మెఁ పహూఁచ్ జాతె హొ.

كَلَّا سَوْفَ تَعْلَمُونَ ﴿٣﴾ 3. కల్లా సౌఫ తఅ్లమూన్,

ఐసా హర్ గిజ్ నహీఁ చాహియె తుమ్హేఁ అన్ కరీబ్ సబ్ పతా చెల్ జాయెగా,

ثُمَّ كَلَّا سَوْفَ تَعْلَمُونَ ﴿٤﴾ 4. సుమ్మ కల్లా సౌఫ తఅ్లమూన్.

ఫిర్ (సున్‌లొ కె) హర్ గిజ్ ఐసా నహీఁ చాహియె తుమ్హేఁ అన్ కరీబ్ సబ్ పతా చెల్ జాయెగా,

كَلَّا لَوْ تَعْلَمُونَ عِلْمَ الْيَقِينِ ﴿٥﴾ 5.కల్లా లొ తఅ్లమూన ఇల్‌మల్ యకీన్.

హర్ గిజ్ నహీఁ అగర్ తుమ్ యకీనీ ఇల్మ్ కె సాథ్ యె బాత్ జాన్తె హొతె (తొ ఐసా న కర్తె).

